ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

సంక్షిప్తి

సాధారణ పరిపాలన శాఖ – సిబ్బంది విభాగం – వైద్య ఖర్చులు – సాధారణ పరిపాలన శాఖ సహాయ విభాగ అధికారి డా. వై. వరలక్ష్మికి రూ. 12,600/- (పన్నెండు వేల ఆరు వందల రూపాయలు మాత్రమే) మొత్తాన్ని రీఇంబర్స్ చేయడం – మంజూరు – ఉత్తరువులు – జారీచేయడమయింది.

సాధారణ పరిపాలన (సిబ్బంది-II) శాఖ

జి.ఓ.ఆర్.టి.నెం.569 తేది : 13-03-2019

క్రింది వాటిని చదవండి.

1) 15-03-2005 తేదీగల ఆరోగ్య, వైద్య & కుటుంబ సంక్షేమ (కె1) శాఖ జి.ఓ.ఎం.ఎస్.నెం. 74.
2) 28-03-2011 తేదీగల ఆరోగ్య, వైద్య & కుటుంబ సంక్షేమ (కె1) శాఖ జి.ఓ.ఎం.ఎస్.నెం. 68.
3) 28-05-2018 తేదీగల సాధారణ పరిపాలన శాఖ, సహాయ విభాగ అధికారి డా. వై. వరలక్ష్మి దరఖాస్తు.
4) 05-06-2018 వ తేదీగల సాధారణ పరిపాలన (సిబ్బంది విభాగం-II) శాఖ ప్రభుత్వ మెమో నెం. ఓపిఇఎన్ఓఆర్ఇఐఎం (ఎంఇఆర్ఇ-1)/1/సిబ్బంది విభాగం-II/2018
5) వెలగపూడిలోని ఆంధ్రప్రదేశ్ సచివాలయ విభాగం సివిల్ డిస్పెన్సరీ సివిల్ సర్జన్ నిపుణుడి నుండి 13 06-2018 వ తేదీ నాటి లేఖ నెం. 225/ఎంఆర్/సిడి – వెలగపూడి/2018.
6) 31-01-2019 వ తేదీగల సాధారణ పరిపాలన (ఎఆర్) శాఖ, యు.ఓ.నోటు నెం. 46023/ఎఆర్/2018 -1.

****

ఉత్తరువు

పైన తెలిపిన 3వ నిర్దేశంలో, సాధారణ పరిపాలన శాఖ సహాయ విభాగ అధికారి డా. వై. వరలక్ష్మి, హైదరాబాదు లోని గుర్తింపు పొందని ప్రయివేటు ఆసుపత్రి అయిన దృష్టి ఐ కేర్ సెంటర్లో 01-12-2017న తన తల్లికి "కుడికన్ను కాటరాక్ట్" చికిత్స నిమిత్తం చేసిన వ్యయం రూ. 45,000/- (నలుబది ఐదు వేల రూపాయలు మాత్రమే)ల మొత్తానికి సంబంధించిన ఒరిజనల్ వైద్య బిల్లులను ఆవశ్యకత ధ్రువీకరణ పత్రం, అత్యవసర ధ్రువీకరణ పత్రంతో కలిపి దాఖలు చేసి, ప్రత్యేక కేసుగా నియమావళిని సడలిస్తూ రీఇంబర్స్ చేయవలసిందిగా కోరారు.

2. బిల్లులను తనికీ చేసి, క్లెయిమ్ చేసిన వైద్య ఖర్చులకుగాను అనుమతించదగిన నికర మొత్తాన్ని తెలుపుతూ తన రిమార్కులతో తిరిగి పంపాలని వెలగపూడిలోని ఆంధ్రప్రదేశ్ సచివాలయ సివిల్ డిస్పెన్సరీ వైద్య అధికారిని పైన తెలిపిన 4వ నిర్దేశములో కోరడమయింది.

3. పైన తెలిపిన 5వ నిర్దేశములో, వెలగపూడిలోని ఆంధ్రప్రదేశ్ సచివాలయం సివిల్ డిస్పెన్సరీ వైద్య అధికారి రూ. 14,000 (పద్నాలుగు వేల రూపాయలు మాత్రమే)ల మొత్తాన్ని అనుమతించదగిన నికర మొత్తంగా సిఫారసు చేసి, గుర్తింపు పొందని ప్రయివేటు ఆసుపత్రి నుండి చికిత్స పొందినందున ప్రభుత్వం నుండి మినహాయింపు పొంది తుది క్లెయిమ్ ను అనుంతించవచ్చునని తెలిపారు.

4. 1972, ఎ.పి.ఐ.ఎం.ఎ నియమాళిని సడలిస్తూ ఉద్యోగికి రూ. 12,600/- (పన్నెండు వేల ఆరువందలు మాత్రమే) ల అనుమతించదగు నికర మొత్తాన్ని మంజూరు చేయాలని పైన తెలిపిన 6వ నిర్దేశములో అధికారుల స్థాయి సంఘం సిఫారసు చేసింది.

5. ఈ విషయాన్ని జాగ్రత్తగా పరిశీలించిన తరువాత, 1972, ఎ.పి.ఐ.ఎం.ఎ నియమావళిని సడలిస్తూ, 15-03-2005 వ తేదీగల ఆరోగ్య, వైద్య & కుటుంబ సంక్షేమ (కె1) శాఖ జి.ఓ.ఎం.ఎస్.నెం. 74లో ఉద్దేశించిన విదంగా పైన తెలిపిన 6వ నిర్దేశములో వెలగపూడిలోని ఆంధ్రప్రదేశ్ సచివాలయ సివిల్ డిస్పెన్సరీ వైద్య ఆధికారి గుర్తించిన విధంగా సాధారణ పరిపాలన శాఖ, సహాయ విభాగ అధికారి డా. వై. వరలక్ష్మి తన తల్లికి హైదరాబాదులో గుర్తింపు పొందని ప్రయివేటు ఆసుపత్రి దృష్టి ఐ కేర్ సెంటర్ లో 01-12-2017 న "కుడి కన్ను కాటరాక్ట్" చికిత్స కోసం చేసిన వ్యయం రూ. 12,600/- (పన్నెండు వేల ఆరువందల రూపాయలు మాత్రమే) లను ప్రత్యేక కేసుగా ఉద్యోగి పేరిట చెల్లింపు చేయడం కోసం ప్రభుత్వం ఇందు వెంట మంజూరుకు ఆమోదం తెలిపింది. ఆవశ్యకతా ధ్రువీకరణ పత్రం, ఓచర్లు మరియు అత్యవసర ధ్రువీకరణ పత్రాన్ని ఉద్యోగి దాఖలు చేశారు. ప్రస్తుతం మంజూరు చేసిన రూ. 12,600/- మొత్తాన్ని ఇంతకు పూర్వం మంజూరు చేసి, చెల్లించ లేదు.

::2::

6. వ్యయాన్ని "2052 – సచివాలయ సాధారణ సర్వీసులు – ఎంహెచ్ (090) సచివాలయం – ఎస్.హెచ్ (04) సాధారణ పరిపాలన శాఖ – (010) వేతనాలు – (017) మెడికల్ రీఇంబర్స్‌మెంట్" కు ఖర్చురాయనగును.

7. మొత్తాన్ని డ్రాచేసి, ఉద్యోగికి చెల్లించాలని సాధారణ పరిపాలన (క్లెయిమ్స్ – ఎ) శాఖను కోరడమయింది. ఉద్యోగి ఖాతా సంఖ్య 20216267870, ఎస్.బి.హెచ్, సచివాలయ శాఖ, వెలగపూడి.

8. ఈ ఉత్తరువును ఆర్థిక శాఖ సమ్మతితో 26-10-2018 వ తేదీగల వారి యు.ఓ.నెం. ఎఫ్ఐఎన్ 01 – ఎఫ్ఎంయు0 ఎంఐఎస్-సి/56/2018 – ఎఫ్ఎంయు – హెచ్ఎం & ఎఫ్‌డబ్ల్యు – ఆర్థిక (కంప్యూటర్ నెం. 656176) ద్వారా జారీ చేయడమయింది.

(ఆంధ్రప్రదేశ్ గవర్నర్ గారి ఉత్తరువు క్రింది వారి పేరిట)

శ్రీకాంత్ నాగులాపల్లి
ప్రభుత్వ కార్యదర్శి (రాజకీయ)

క్రింది వారికి

డా. పై. వరలక్ష్మి, సచివాలయ సహాయ విభాగ అధికారి, సాధారణ పరిపాలన శాఖ,

సాధారణపరిపాలన (క్లెయిమ్‌లు-ఎ) శాఖ,

ఉప - వేతనాలు చెల్లింపుల అధికారి, సచివాలయ శాఖ, వెలగపూడి.

నకలు క్రింది వారికి

ఆర్థిక (ఎఫ్ఎంయు) శాఖ, ఆంధ్రప్రదేశ్, సచివాలయం

ఎస్‌సి/ఎస్‌ఎఫ్

// ఉత్తర్వుల మేరకు జారీ చేయడమైనది //

విభాగాధికారి